అనాథలకు అన్నదానం

విశాలాంధ్ర-ఒంగోలు : సమాజంలో సాటి వారికి సహాయపడే మానవత్వం ఉన్నప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. గురువారం ప్రముఖ న్యాయవాది పోకల వెంకట రామారావు కుమారుడు పీ.వీ.ఎన్.రంజిత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అనాధలకు అన్నదానం నిర్వహించారు. స్థానిక రిమ్స్ ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో శివం ఫౌండేషన్ నిత్య అన్నదాన సంచార వాహనం వద్ద అనాధల మధ్య రంజిత్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. సినీనటులు దన్నారపు మస్తాన్‌రావు మాట్లాడుతూ సమాజ సేవ చేయడం ఆదర్శనీయమన్నారు. చిరంజీవి శ్లోకా, కే.కృష్ణారెడ్డి, రామయ్య. చౌదరి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలి – ఆర్టీఓ మాధవరావు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : ప్రతి గ్రామంలో వాహనదా రులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని ప్రాం తీయ రవాణా శాఖాధికారి ఎ. మాధవరావు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో మార్కాపురం ప్రాంతీయ రవాణా శాఖాధికారి కార్యాలయం వారిచే మండలంలోని సచివా లయ మహిళా పోలీసులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. మాధవరావు మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోవడంతో ఎక్కువ శాతం ప్రమాదాల్లో మరణాలు సంభవిస్తున్నాయన్నారు. వాహనచోదకులు డ్రైవింగ్ చేసేట ప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, సరైన పత్రాలు లేని వాహనాలలో ప్రయాణం చేయరాదని, తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని, ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందేలా తగిన ఏర్పాటు చేసుకోవాలని మహిళా పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సై బి. నరసింహరావు, మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమం రద్దు

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ నెల 29వ తేదీ శుక్రవారం పెద్దారవీడులో నిర్వహించాల్సిన మండల స్థాయి ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ గురువారం తెలిపారు. ఈ మండం లంలో స్పందన కార్యక్రమాన్ని ఎప్పుడు నిర్వహిస్తామో త్వరలోనే తెలియజేస్తామని ఆయన చెప్పారు.

కందిలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

కంది రైతులకు ఏవో సూచన

విశాలాంధ్ర-తాళ్లూరు : కంది పంటలో సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టడం ద్వారా రైతులు ఆశించిన దిగుబడి సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు అన్నారు. మండలంలోని మల్కాపురం, రజా నగరం గ్రామాలలో గురువారం క్షేత్ర పర్యటన సందర్భంగా కంది పంట పొలాలను పరిశీలించారు. రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తాళ్లూరు మండల ంలో ఖరీఫ్ సీజన్లో భాగంగా 1445 ఎకరాల విస్తీర్ణంలో రైతులు కంది పంట సాగు చేస్తున్నారని అది ఇప్పుడు లేత పూత దశలో ఉన్నట్లు ఆయన తెలిపారు. కంది పంట పూత దశలో ఉన్న సమయంలో పురుగులు ఆశించే అవకాశం ఉన్నదని దీని నుండి రక్షణ పొందడానికి రైతులు లింగా కర్షక బుట్టలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పైరు లేత పూత దశలో ఉన్న సమయంలో వేప నూనె పిచికారి చేయ డం ఆశాజనకంగా ఉంటుందని సూచించారు.వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీల ఉద్యమానికి కాంగ్రెస్ మద్దతు

విశాలాంధ్ర-తాళ్లూరు : అంగన్వాడీ ఉద్యోగులు న్యాయ పరంగా చేస్తున్న కోర్కెల ఉద్యమానికి ప్రకాశం జిల్లా యువ జన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. కైపు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ బిడ్డలకు తల్లుల తర్వాత రెండవ తల్లి అంగన్వాడీలేనని, అలాంటి వారిని 17 రోజులుగా ఉద్యమం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయ మని అన్నారు. అంగన్వాడీలతోపాటు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, యువజన నాయకులు, పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన వైసీపీ దివ్యాంగుల విభాగం కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మార్కాపురం సబ్ కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేప ట్టిన సబ్ కలెక్టర్ రెవిన్యూ అధికారి రాహుల్ మీనన్ గురువారం వైసీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు కలిసి అభినందనలు తెలిపారు. పూల బొకే ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు ఎదుర్కొంటున్న రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరారు. దివ్యాం గుల విభాగం జిల్లా సెక్రెటరీ కొనకనమిట్ల మండలం దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు నుసుము బాల చంద్రుడు, జిల్లా సహాయకార్యదర్శి శేఖర్, పాల్గొన్నారు.

మహిళలు క్రీడారంగంలో రాణించాలి



విశాలాంధ్ర-వెలిగండ్ల : మహి ళల్లోని యువత క్రీడా రంగం లో రాణించాలని ఎంపీడీవో తాతపూడిసుకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్ర మైన వెలిగండ్ల జడ్పీ హైస్కూ ల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మహిళా క్రికెట్ పోటీలను ప్రారంభించారు. 16 సంవత్స రాల నుండి 45 సంవత్సరాల మహిళల యువతి యువకుల కోసం ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్వహి ంచడం జరుగుతుందని మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభ చూపిన వారికి బహుమ తులు ప్రధానం చేయ డం జరిగిందని తెలిపారు. క్రీడాకా రులను పరిచయం చేసు కొని ఎంపీడీవో సుకుమార్ బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, క్రీడాకారులు పాల్గొన్నారు.

వైసీపీలో గందరగోళం

- సీఎంతో సమావేశమైన బాలినేని పరిశీలకులు
- గతవారం రోజుల నుంచి వరుస బేటీలు
- నియోజకవర్గ మార్పులు, చేర్పులపై కసరత్తు
- నేడు తుది నిర్ణయం తీసుకుంటామన్న బాలినేని
- నేను ఒంగోలులోనే పోటీ చేస్తా
- మరోసారి స్పష్టం చేసిన బాలినేని

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ వాతావరణం వేడెక్కింది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికే మూడు నియోజకవర్గాలు అభ్యర్థులను మార్చడంతో మొదలైన రాజకీయ వేడి మిగిలిన నియోజకవర్గాల్లో మార్పులు, చేర్పులపై కుంపటి రాసుకుంది. గత వారం రోజుల నుంచి జిల్లాకు చెందిన వైయస్ఆర్ సీపీ పరిశీలకులు విజయసాయిరెడ్డితో బాలినేని శ్రీనివాసరెడ్డి జిల్లాకు చెందిన మంత్రి ఆదిమూలపు సురేష్, వరుసు బేటీలు అవుతున్నారు. వీరితో పాటు జిల్లాలోని కొండేపి, సంతనూతలపాడు, గిద్దలూరు, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గాల నేతలో కూడా మంతనాలు జరుపుతున్నారు. దీనిలో భాగంగా గురువారం సాయంత్రం మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రితో బేటీ అయ్యారు. ఈ బేటీలో జిల్లాలోని సంతనూతలపాడు, కొండేపి నియోజకవర్గాలు మినిహాయిస్తే మిగిలిన దర్శి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి, ఒంగోలు నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులపై చర్చించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే పలు దఫాలు జిల్లా ఇన్‌చార్జిలతో చర్చలు జరిపిన ముఖ్యనేతలు గురువారం సాయంత్రం అన్ని విషయాలను ముఖ్యమంత్రి దృష్టిలో ఉంచారు. నేడు ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లాలోని మిగిలిన ఐదు నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటిస్తారని సీఎంతో సమావేశం అనంతరం బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. అదే క్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి ఓటమికి పనిచేస్తానని ప్రకటించడ ంతో ఆ పార్టీలో అసమ్మతి మరోసారి భగ్గుమంది. విలేకరుల సమావేశంలో ఒక ఎమ్మెల్యే ఒక ఎంపీ ఓటమికోసం పనిచేస్తానని ప్రకటించడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దీని వెనుక మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కావాలనే అన్నా రాంబాబుచేత మాట్లాడించారని విశ్వసనీయవర్గాల సమాచారం. మరోపక్క కొండేపి, యర్రగొండపాలెం, సంతనూతలపాడు ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో అసమ్మతి జ్వాలాలు ఎగిసిపడుతున్నాయి. సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబును కాదని బాపట్లకు చెందిన వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి మేరుగ నాగార్జునను ప్రకటించిన విషయం విదితమే. దీనిని స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా వ్యతిరేకించడంతో ఆయనను బుజ్జగించే పనిలో అధిష్టానం నిమగ్నమైంది. మరోపక్క మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కొండేపి నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించినప్పటికీ ఆయనకు స్థానిక నేతలు సహకరించే విషయంలో యర్రగొండపాలెం నియోజకవర్గంతో లింకుపెడుతున్నారు. సింగరాయకొండకు చెందిన తాటిపర్తి చంద్రశేఖర్‌కు యర్రగొండపాలెం టిక్కెట్టు ఇవ్వాలని కొండేపి నియోజకవర్గం వైసీపీ నేతలు పట్టుపడటంతో కొండేపిలో నియోజకవర్గంలో వైసీపీ అనిశ్చితి కొనసాగుతుంది. అదే విధంగా కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, ఒంగోలు నియోజకవర్గాల అభ్యర్థులు ఎవరనేదానిపై నేడు ముఖ్యమంత్రి స్పష్టం చేస్తారని బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం సాయంత్రం సీఎంతో బేటి అనంతరం ప్రకటించారు. మొత్తం మీద వైసీపీలో సీట్ల సర్దుబాటు గందరగోళం నెలకొనివుంది. స్థానిక ఎమ్మెల్యేతో పాటు ఇన్‌ఛార్జిలలోను టెన్షన్... టెన్షన్... ఆందోళన కొనసాగుతున్నాయి.

దళిత ద్రోహి జగన్‌రెడ్డి

- వైసీపీ మునిగిపోయే నౌక
- గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ఎస్సి సోదరులకు చేసిందేమి లేదని దళిత ద్రోహి జగన్‌రెడ్డి అని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం, ఓబులాపురం గ్రామం లో పర్యటించిన అశోక్‌రెడ్డి ఇంటిం టికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీ జనసేన మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. అనంతరం గ్రామ సభలో వారు మాట్లాడుతూ అబద్ధపు హామీల తో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి దళితుల పై దాడులు చేయటమే పనిగా పెట్టుకున్నారని, తెలుగుదేశం హయాంలో ఎస్సి సోదరుల కోసం ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిందన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్న జగన్ పని అయిపోయిందని, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం మునిగిపోయే నౌక అని, రాబోయే రోజుల్లో వైసీపీ ఖాళీ అవ్వటం ఖాయమని, అన్నీ వర్గాల ప్రజల మద్దతుతో టీడీపీ జనసేనల ఉమ్మడి ప్రభుత్వం అధికారం లోకి రావటం తథ్యమన్నారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, ఓబులాపురం స్థానిక నాయకులు తాటగిరి ప్రభాకర్, తాటగిరి శ్రావణ్ కుమార్, దొడ్డి అంకయ్య, సుధీర్, వేమిరెడ్డి భూమిరెడ్డి, తోట్టెంపూడి రాజశేఖర్, అల్లూరి విక్టర్, పల్లా సుధాకర్ రెడ్డి, శ్రీనివాస నాయక్, స్వర్ణ రాజశేఖర్, మోజెస్, మరియు కొంగలవీడు కర్నాటి రామసుబ్బారెడ్డి, రాష్ట్ర బీసీ నాయ కులు బైలడుగు బాలయ్య యాదవ్, కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, కడియం శేషగిరి, మాజీ సర్పంచులు వలపపూరి ప్రసాద్, చెన్నబోయిన రామకృష్ణ, బీసీ నాయకులు పాముల వెంకట రమణ యాదవ్, కుసుమాల మహానంది యాదవ్, నంది శ్రీను, బి. గోపాలకృష్ణ, కంచర్ల కిరణ్, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీలతో ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మెను విరమింపజెయ్యాలి

- గర్భిణీ, బాలింతలు ఇబ్బందులు లేకుండా చెయ్యాలి
- మాట ఇచ్చి మడమ తిప్పని సీఎం జగన్ మాట నిలబెట్టుకోవాలి
- అంగన్వాడీల అమోదయోగ్యమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి
- ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా గత 17 రోజులుగా అంగన్వాడీల సమ్మె జరుగుతున్న దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభు త్వం వెంటనే అంగన్వాడీలను చర్చలు జరిపి వారి న్యాయమైన, అమోదయోగ్యమైన కోర్కె లను తీర్చాలని యంపిజే రాష్ట్ర ప్రధాన కార్య దర్శి షేక్ అబ్దుల్ రజాక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా మార్కా పురం సబ్ కలెక్టర్ ఆఫీసు ఎదురుగా జరుగు తున్న అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ పాల్గొ న్నారు. అంగన్వాడీలు గత 17 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నిరెత్తకుండా ఉండటంతో గర్భిణీ మరియు బాలింతలకు పౌష్టికాహారం అందక ఇబ్బందులు గురౌతున్నారని, అలాగే చిన్న పిల్లలు విద్యాభ్యాసంకు దూరంగా ఉంటున్నారని, ప్రభుత్వంలోకి రాక ముందు ఒకమాట ప్రభు త్వంలోకి వచ్చిన తర్వాత మరోమాట, మాట ఇచ్చి మడమ తిప్పిన ఘనత ఒక జగన్మోహన్ రెడ్డికి సాధ్యమన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుసరించి అంగన్వాడీలకు గ్రాడ్యుటీ ప్రమోషన్స్ ఇవ్వాలని, వారికి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వర్తింపజే యాలని, ప్రభుత్వం వెంటనే వారితో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని అన్నారు. యంపిజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రసూల్, జిల్లా అధ్యక్షులు షేక్ ఖాశిం, జిల్లా సహాయ కార్యదర్శి పి మహబూబ్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు షేక్ అమీర్, షేక్ ఉమర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు

విశాలాంధ్ర-పీసీపల్లి : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉండి పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని వచ్చే ఎన్నికల్లో విశ్వా సంతో పని చేస్తే భవిష్యత్తు మనదేనని బెంగు ళూరులోని తెదేపా ఫోరం కనిగిరి నియోజక వర్గ సభ్యులకు చంద్రబాబునాయుడు సూచిం చారు. గురువారం బెంగళూరులో తెదేపా ఫోరం సభ్యులు నిర్వహించిన సమావేశానికి చంద్రబాబు నాయుడు పాల్గొని మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలోని తెదేపా మద్దతుదారులు సుమారు 4వేల మందికిపైగా ఉన్నారన్నారు వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ప్రాంతానికి వచ్చి ఎన్నికల్లో పాల్గొని చైతన్యం తేవాలన్నారు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యేగా ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని చంద్రబాబు నాయుడు తెలిపినట్లు తెదేపా ఫోరం సభ్యులు తెలియజేశారు చంద్రబాబు నాయుడు కలిసిన వారిలో గుంటుపల్లి నాగేశ్వ రరావు మేడసాని రమణయ్య డి శివ ప్రవీణ్ శ్రీనివాసులు హరికృష్ణ మురళి మాధవ వెంకట రత్నం వేణుగోపాల్ సుభాష్ శ్రీను తిరుపాలు మధు శేఖర్ నరసింహులు వెంకటేశ్వర్లు మనోహర్ శ్రీను నాగరాజు ఉన్నారు.

అన్నాకు మద్దతుగా వార్డ్ మెంబర్ రాజీనామా

విశాలాంధ్ర - బేస్తవారిపేట : గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు మద్దతుగా మండలంలోని బేస్తవారి పేట గ్రామ పంచా యతీ 11వ వార్డు మెంబర్ యర్రం శెట్టి అరుణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని ఎంపీడీఓ టి. పార్వతికి అందజేశారు. అన్నా రాంబాబు బుధవారం మీడియా సమా వేశం నిర్వ హించి 2024 ఎన్నికల్లో పోటీ చేయడం లేదని చెప్పిన విష యం విది తమే. నీ వెంటే మేమున్నా మంటూ కొందరు అన్నా స్వగృహా ంలో కలిసి మద్దతు తెలుపుతుండగా, మరికొందరు తమ పదవులకు రాజీనా మా చేసి, తమ మద్దతును ప్రకటించే యోచనలో ఉన్నట్లు సమాచారం.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవర్భావ దినోత్సవ వేడుకలు గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఘనంగా జరిగాయి. యర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు కాంగ్రెస్ శ్రేణులకు, అందరికీ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ అవతరించిందని ఆనాటి నుంచి దేశ సమగ్రతను కాంగ్రెస్ కాపాడుతూ వచ్చిందన్నారు. మహాత్ముడు మరణించినా ఆయన స్ఫూర్తిని కాంగ్రెస్ కొనసాగిస్తోందని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ పరిపాలనలో సమూల మార్పులు తీసుకొచ్చారని దేశ సమగ్రతను కాపాడటంలో విదేశీ శక్తులకు వ్యతిరేకంగా ఇందిరాగాంధీ పోరాడారని కొనియాడారు. నేతలను బలిగొన్నా దేశ ప్రజల కోసం, దేశ అభ్యున్నతికి రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారన్నారు. ప్రపంచ దేశాల ముందు శక్తివంతమైన దేశంగా భారత్‌ను నిలబెట్టారన్నారు. సోనియా గాంధీ అధ్యక్షతన, యుపిఎ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఆహార భద్రతా చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అటవీ హక్కులు లేదా భూసేకరణ చట్టం -ఇవన్నీ కాంగ్రెస్ భావజాలాన్ని ప్రజలపై మరియు దేశంపై ముద్రించాయన్నారు. సమాచార హక్కు చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని, మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందకుండా ఆనాడు బీజేపీ అడ్డుకుందని ఆయన విమర్శించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం ఉందంటే అది కాంగ్రెస్ హయాంలో తీసుకున్న నిర్ణయమేనన్నారు దేశానికి పొంచి ఉన్న ముప్పు నుంచి కాపాడేందుకే రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టా రని అన్నారు. దేశ సరిహద్దుల్లో ఆక్రమణలు జరుగుతున్నా ప్రశ్నించలేని దౌర్భాగ్య స్థితిలో ప్రధాని మోదీ ఉన్నారని, రాహుల్ గాంధీ హెచ్చరించినా దేశ భద్రతపై మోదీ ప్రభుత్వానికి పట్టింపు లేదని దుయ్యబట్టారు. భారతదేశ ప్రాథమిక స్ఫూర్తిపై నిరంతరం దాడి జరుగుతోందని దేశవ్యాప్తంగా విద్వేషాలు రెచ్చగొట్టబడుతూ ద్రవ్యోల్బణం నిరుద్యోగంతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కాంగ్రెస్ పార్టీని కలుపుకొని పోవడానికి యువత మరియు మహిళలు అణగారిన వర్గాలు మేధావులను కలుపుకొని ద్రవ్యోల్బణం నిరుద్యోగం మరియు ద్వేషానికి వ్యతిరేకంగా పోరాడటానికి మాతో కలిసి రావాలని కోరారు.కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి, అచ్యుతరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మూల కణ దానం పై 'క్విస్'లో అవగాహనా సదస్సు

ఒంగోలు ఫోటో:22: విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక క్విస్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(అటానమస్) నందు ధాత్రి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మూల కణ దానం పై అవగాహన కల్పించి మూల కణ సేకరణ కార్యక్రమం నిర్వహించినట్లు క్విస్ విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి మరియు వైస్ చైర్మన్ డాక్టర్ గాయత్రీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ధాత్రి స్వచ్ఛంద సంస్థ నుండి వెల్లంకి రాజ్ కిరణ్ మరియు సూర్య పాల్గొని విద్యార్థులకు మూలకణదానం పై అవగాహనా కల్పించారు. కాన్సర్ వ్యాధి తో బాధ పడే వారికీ వారి మూల కణాలు మ్యాచ్ అయిన వారి నుండి మూల కణాలు సేకరించి వ్యాధిని నివారించే ఉద్దేశంతో ఈ సంస్థ స్థాపించబడినది అని పేర్కొన్నారు . క్విస్ విద్యాసంస్థల నుండి విద్యార్థుల మూల కణాలు ఎక్కువ మ్యాచ్ అయినట్లు తెలిపారు. అత్యధిక మంది విద్యార్థులు క్విస్ కళాశాల నుండి కార్యక్రమంలో పాల్గొనటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు లాలాజలం నుండి మూల కణాలు సేకరించారు వారి పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందిం చారు. ఈ కార్యక్రమం లో క్విస్ సెట్ ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతావు పాల్గొనగా ఎన్.ఎస్.ఎస్ డైరెక్టర్ డాక్టర్ నవనీత్ కృష్ణ మరియు ఎన్.ఎస్.ఎస్ సమన్వయ కర్తలు పార్థశర్మ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

మూలకణదానంపై విద్యార్థులకు అవగాహన కలగిస్తున్న ధాత్రి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

139వ ఆవిర్భావ దినోత్సవం

ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-తాళ్లూరు : కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం గురువారం ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తాళ్లూరు మండలం విఠలా పురం గ్రామానికి చెందిన కైపు వెంకటకృష్ణారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పదవి స్వీకరించినప్పటి నుండి జిల్లా నలుమూలలా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భ ంగా కొండేపి నియోజకవర్గ టంగుటూరు నందు కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి కైపు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని, బడుగు బలహీన వర్గాల పార్టీ అని, ఈ కాంగ్రెస్ పార్టీ సామాన్యులను సైతం ప్రధాన మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా మార్చిన ఘనత ఉన్న పార్టీ అని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ జెండా క్రింద ప్రతి ఒక్కరూ హాయిగా జీవించవచ్చని, అలాంటి పార్టీని దేశంలో, రాష్ట్రంలో గెలిపించు కొని మనం కూడా సంతోషంగా ఉండాలని కోరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు, నియోజక వర్గ స్థాయి నాయకులు, పాల్గొన్నారు.

ఏయంసీ చైర్మన్ ను సత్కరించిన ముదిరాజ్ నాయకులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజు ను గురువారం కనిగిరి మార్కెట్ యార్డ్ కార్యాలయంలో కనిగిరి ముదిరాజ్ నాయకులు పుష్పగుచ్చముతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ సాల్మన్ రాజు మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు రైతులకు అన్ని వేళల అందుబాటులో ఉండి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు ఈర్ల రమణయ్య, వెంకటేష్, గురవయ్య మరియు వైసిపి నాయకులు కిషోర్, గంట యాకోబ్, కుమ్మరిగుంట ఏసు తదితరులు పాల్గొన్నారు.

సినిమా షూటింగ్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న బుజ్జి బ్రదర్స్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి నియోజకవర్గం సిఎస్‌పురం మండలం బోయమడుగుల గ్రామ పంచాయతీలోని దేవకమర్రిలో బకాసుర సినిమా షూటింగ్‌ను కోవిలంపాడు గ్రామ సర్పంచ్ బుజ్జి బ్రదర్స్ పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన భైరవకోన పరిసర ప్రాంతాలు సినిమా షూటింగులకు ప్రకృతి అందాలు మైమరిపించేలా ఉంటాయని, లోకేషన్లు పచ్చదనంతో పరిమళిస్తాయని సినిమా నిర్వాహకులు తెలిపారు. సినిమా షూటింగ్ సిఎస్ పురం మండలం ప్రాంతంలో నిర్వహిస్తున్నందుకు తమ సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తామని సర్పంచ్ బుజ్జీ బ్రదర్స్, సర్పంచ్ బొట్ల చిరంజీవి సినిమా నిర్వాహకులకు తెలిపారు. సినిమా షూటింగ్ కార్యక్రమంలో బోయమడుగుల గ్రామ పంచాయతీ సర్పంచ్ బొట్ల చిరంజీవి, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, బుజ్జి బ్రదర్స్ ఖాదర్బాషా, కూరకుల అంకయ్య యాదవ్, నటీనటులు హీరో హీరోయిన్లు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి

అంగన్వాడీ సమ్మె 17వ రోజు

విశాలాంధ్ర-టంగుటూరు : అంగన్వాడీలు చేస్తున్న సమ్మె గురువారానికి 17వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నిరసనలో భాగంగా టంగుటూరు అంగన్వాడీ ప్రాజెక్ట్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. అంగన్వాడీలకు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సతీష్ మాట్లాడుతూ ఐసీడీఎస్‌కు నిధులు పెంచి బలోపేతం చేయాలనీ, లబ్ధిదారులకు మంచి ఆహారం అందించాలని, కనీసవేతన చట్టాన్ని అమలు చేయాలనీ, గ్రాట్యుటీ ఇవ్వాలని, రిటైర్డ్ బెన్ఫిట్ 5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం జరిగింది. సీఐటీయూ నాయకులు టీ రాము మాట్లాడుతూ చర్చలు జరిపి ఈ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజలు, ప్రజాసంఘాల సహకారంతో ఉద్యమాన్ని ఉద్రుతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు బి. శేషమ్మ, పి క్రాంతి, పి. యశోద, జీ. ప్రసన్న జ్యోతి, కమరున్నిసా, వై. విజయ, ఆషా,పి. సుశీల, నిర్మల, డి. సునీత, ఎస్కే సంధానిబి, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నమోదు చేసిన ఓట్లు తొలిగింపు

విశాలాంధ్ర-పర్చూరు: ఓటర్ల జాబితాలో అక్ర మంగా చేర్చిన ఓట్లను తొలిగించారని వైసీపీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణ మోహన్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆమంచి మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో అక్రమంగా 19 వేల ఓట్లను నమోదు చేశారని, 2019 ఎన్నికల సమయంలో 20 వేలు ఓట్లను నమోదు చేశారని తెలిపారు. బిఎల్‌ఓలు గతంలో 6 వేలు ఓట్లను అక్రమంగా ఉన్న ఓట్లను గుర్తించి తొలిగించారని, ప్రస్తుతం 10,468 ఓట్లను తొలిగించారని తెలిపారు. నూతనంగా 9 వేల మంది ఓటు హక్కును పొందారని, ఎన్నికల అధికారి తిరస్కరించిన 4 వేల ఓట్లపై జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 2.26 లక్షల ఓట్లు ఉన్నాయని తెలిపారు. మృతులు, వివాహము ద్వారా గ్రామాలు విడిచి వెళ్ళినవారు, డబల్ ఎంట్రీలు, ఉద్యోగరిత్యా శాశ్వతంగా ఇతర ప్రాంతాలలో స్థిరపడిన వారి ఓట్లను తొలిగించాలని, బిఎల్‌ఓలు, పార్టీ నాయకులు కృషి చేయటం ద్వారా అక్రమ ఓట్లు తొలిగింపు ప్రజాస్వామ్యయుతంగా, సమర్థవంతంగా, చట్టప్రకారం సాధ్యపడిందని, వారికి పార్టీ తరుపున ధన్యవాదములు తెలిపారు. వీరివెంట పార్టీనాయకులు కటారి అప్పారావు, బండారు ప్రభాకరరావు, ముప్పాళ్ళ రాఘవయ్య, మల్లా శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశ ప్రజల సంక్షేమం

విశాలాంధ్ర - వేమూరు : దేశ ప్రజల సంక్షేమం, కోసమే ఆనాడు కాంగ్రెస్ పార్టీని స్థాపించడం జరిగిందని, ఆనాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ వారి సంక్షేమం కోసం పాటుపడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు యార్లగడ్డ గోపి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆయన కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ 138 వసంతాలు పూర్తి చేసుకుని 139వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అభి నందనలు తెలియజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూదేశంలో ప్రజాస్వామ్యాన్ని, సమానత్వాన్ని, దేశ నిర్మాణాన్ని చేపట్టిందన్నారు.ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నది భారత రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు.దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి యువతను నిర్వీర్యం చేస్తుందన్నారు.

సర్వే పూర్తి చేయండి :కలెక్టర్

- కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : గిరిజనులకు (చెంచులు) ఇళ్లు, వారి నివాస ప్రాంతాలలో అపపరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి జనవరి 10వ తేదీలోపు సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. దీనికి సంబంధించిన అధికారులతో గురువారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గిరిజనులకు మూడేళ్లలో రూ.24 వేల కోట్లతో ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నందున మన జిల్లాలో ఈ విధమైన ప్రయోజనం ప్రధానంగా చెంచులకు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కాగా ఈ దిశగా ఇళ్లు పొందేందుకు 2515 చెంచు కుటుంబాలను అర్హత కలిగినవిగా గుర్తించామని ఐ.టి.డి.ఏ. అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఈ కోణంలో హౌసింగ్ సర్వే నిర్వహించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజన నివాస ప్రాంతాలలో రోడ్లు, త్రాగునీరు, అంగన్వాడీ కేంద్రాలు, విద్యుత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికి, టెలికామ్ సేవలు అందించడానికి అవసరమైన సర్వేను జనవరి 10 లోపు సంబంధిత శాఖలు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. స్థానిక అవసరాలను బట్టి కేంద్ర ప్రభుత్వం జనవరి 25న వాటిని మంజూరు చేస్తుందని, ఈ దృష్ట్యా జనవరి 15 నాటికి జిల్లాలోని పరిస్థితిని తెలియజేస్తూ కేంద్రానికి నివేదిక పంపించాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలను కూడా నిర్దిష్ట గడువులోగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని హౌసింగ్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ పి.డి. పేరయ్య, పంచాయతీరాజ్ ఎస్.ఈ. కొండయ్య, ఆర్ డబ్ల్యు ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, డి.ఆర్.డి.ఏ. పి.డి. రవికుమార్, ఐ.టి.డి.ఏ.. పబ్లిక్ హెల్త్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ ఈ.ఈ.లు. డి.ఈ.ఈ.లు. ఏ.ఈ.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో టీడీపీదే విజయం

- ప్రస్తుతం ఉన్న వైసీపీ ప్రభుత్వ తీరుతో ప్రజలు తీవ్ర వ్యతిరేకంతో ఉన్నారు
- పన్నుల రూపంలో ఒక్కో కుటుంబం నుండి ఏడాదికి అధిక భారం మోపుతున్న వైసీపీ ప్రభుత్వం
- వైసీపీ ప్రభుత్వం హయాంలో వ్యవస్థలన్నీ సర్వనాశనం చెత్తపైనా పన్ను వేసిన చెత్త ప్రభుత్వం
- రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపించండి
- టీడీపీ మండల అధ్యక్షులు వేమూరి రామయ్య

విశాలాంధ్ర-పీసీపల్లి : రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి అధికారంలోకి రావడం పీసీపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య అన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి బాదుడే బాదుడు... దంచుడే దంచుడు అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని ఒకవైపు నవరత్నాల పేరిట ఆర్భాటం చేస్తూనే మరోవైపు పన్నుల రూపంలో ఏడాదికి ఒక్కో కుటుంబం నుండి రూ లక్షకు పైగా గుంజుతున్నారని ఆరోపించారు. గడిచిన నాలుగున్నర ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీ విద్యుత్ చార్జీలు నిత్యవసర సరుకులు ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరిసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు చెత్త పై కూడా పని వేసిన చెత్త ప్రభుత్వం అని మండిపడ్డారు పెరిగిన విద్యుత్ చార్జీలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఎస్సీ ఎస్టీల పేదలకు ఉచితంగా విద్యుత్ ఇచ్చామని గుర్తు చేశారు ప్రస్తుతం పూరి గుడిసెల్లో నివసించే వారికి సైతం వేలల్లో కరెంట్ బిల్లులు వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు వైసీపీ ప్రభుత్వం ఇసుక పెట్రోల్ డీజిల్ ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందన్నారు ఇక జగన్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ సర్వనాశనమయ్యాయని ధ్వజమెత్తారు. అధికార పార్టీ తప్పులను ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు బనాయించి అరాచక పాలన సాగిస్తున్నారని దియబట్టారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని తీరాలని 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలతో ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు నిత్యవసర ధరలను తగ్గించటం జరుగుతుందని అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాలలో తాగునీటి డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు వచ్చి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఉగ్ర నరసింహారెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలంతా కృషి చేయాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తని ప్రతి నాయకుడుని పార్టీ గుర్తిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు హామీ ఇచ్చారు.

కోడి కత్తి శీను కేసును రద్దు చెయ్యాలి

- నీలం నాగేంద్ర రావు డిమాండ్
- ఈ నెల 30 వ తేదీన విజయవాడలో జరుగు సదస్సు కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-ఒంగోలు : జగన్‌ను కోడి కత్తితో పొడిచిన జనపల్లి శ్రీనివాస్‌రావు కేసును జగన్ ప్రభుత్వం రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30వ తేదీ విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరుగు సదస్సు కరపత్రాలను దళిత నేత నీలం నాగేంద్రరావు ఆవిష్కరించారు. గురువారం స్థానిక సమితి కార్యాలయం లో కరపత్రాలు విడుదల చేశారు. నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ 2018 వ సంవత్సరం అక్టోబర్ నెల 25 వ తేదీన విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో ప్రతిపక్షనేతగా ఉన్న జగన్ పై శ్రీనివాస్ అనే ఎస్సీ యువకుడు కోడి కత్తితో దాడి చేసాడని కేసు నమోదయిందన్నారు. ఐదున్నర సంవత్సరం కావస్తున్న ఈ కేసులో కోడి కత్తి శ్రీనుకు బెయిల్ రాకుండా ముఖ్యమంత్రి జగన్ అనేక విధాలుగా కుట్రలు చేస్తున్నాడా న్నారు. ఈ కేసులో విచారణ చేస్తున్న ఎన్ఐఏ కోర్టు లో కుట్రకోణం లేదని ఎన్ఐఏ ఏజెన్సీ వారు కోర్టు కు నివేదిక ఇచ్చారన్నారు. ఎన్ఐఏ చట్టం సెక్షన్ 7 క్లాజు బి ప్రకారం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కు ఈ కేసును బదిలీ చేశారు. అయినా ఎన్ఐఏ 307 హత్యాయత్నం కేసులో కోర్టు రెండేళ్ల కంటే ఎక్కువ శిక్ష విధించదన్నారు. కానీ కోడి కత్తి కేసులో వాస్తవాలు బయటకు వస్తాయని కోడి కత్తి శీనును జైలు నుంచి బయటకి రానివ్వడం లేదన్నారు. పూర్వం సానుభూతి కోసం ఎన్టీరామారావును మల్లెల బాబ్జిచే తెలుగు దేశం పార్టీ వారే కత్తితో పొడిపించిన డ్రామాను ఈ కోడి కత్తి కేసు మరిపిస్తుందన్నారు. కాకినాడ లో దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం ను హత్య చేసిన అగ్రకులానికి చెందిన ఎమ్మెల్సీ అనంతబాబు ఆరు నెలలు గడవకుండానే బయటకి వచ్చి జగన్ చుట్టూ తిరుగుతున్నడన్నారు. గొడ్డలివేటుతో బాబాయ్ వైయస్ వివేకానంద రెడ్డిని చంపి గుండెపోటుగా నమ్మించిన దారుణ హత్య కేసులో కడప ఎంపీ అవినాష్ రెడ్డీ ని సీబీఐ కూడా ఇంతవరకు అరెస్ట్ చేయకోపోవడం మోడీ జగన్ల మిలాఖాతుకు నిదర్శనం అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి జగన్ ఎమ్మార్పీఎస్ మరియు రాపూరు పోలీస్ స్టేషన్ పై దాడి లాంటి 19 కేసులను తన అధికారంతో రద్దు చేయించారు 20వ కేసుగా దళితుల మేన మామ క్రైస్తవుల ఆరాధ్య దైవమైన జగన్ దళితుడైన కోడి కత్తి శీను కేసు కూడా రద్దు చెయ్యాలని నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేస్తూ ఈ నెల 30 వ తేదీన విజయవాడ ప్రెస్ క్లబ్‌లో జరిగే సదస్సు కరపత్రాలు విడుదల చేస్తూ దళిత నాయకులు హాజరు కావాలని దళిత నేత నీలం నాగేంద్ర రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు దార అంజయ్య, తానికొండ ఆనంద్, కాకుమాను రవి, యానాది సంఘ నాయకులు మేకల ఆదినారాయణ దళిత కూలి సంఘం యోగయ్య తదితరులు ఉన్నారు.

ఇష్టంగా చదివితే అత్యుత్తమ ఫలితాలు

విశాలాంధ్ర - బల్లి కురవ : విద్యార్థిని విద్యార్థులు ఇష్టం గా చదివితే ఎంత కష్టతరమైన విద్య ను కూడా సులభంగా అర్థం చేసుకోవచ్చని తద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బివి కృష్ణారెడ్డి అన్నారు.గురువారం మండలంలోని కొప్పెరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూచేపల్లి సుబ్బారెడ్డి వెంకాయమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ వారి సహకారంతో 33 మంది 10వ తరగతి తెలుగు మీడియం విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ కృష్ణరెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చి దిద్దారన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయడంతో పాటు అనుభవం కలిగిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులచే విద్యార్థులకు సులభతర రీతిలో విద్యను బోధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురంశెట్టి శ్రీనివాస రావు, స్కూల్ చైర్మన్ దమ్ము అంజయ్య,జంపు హరిబాబు,జ్యోతి రోశయ్య,పూర్వవిద్యార్థి షేక్ జాన్ బాషా,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా ఇది అందరి ఆట

విశాలాంధ్ర - చీరాల రూరల్ : గ్రామస్థాయి నుంచి అత్యుత్తమ ఆట గాళ్లను వెలికి తీసేం దుకు అడుదాం ఆంధ్ర కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని వైకాపా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. మండలంలోని తోటవారిపాలెం గ్రామ పంచాయతీలో అడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చీరాల విఆర్ఎస్ అండ్ వైఆర్ ఎన్ కాలేజ్ లో క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలు సంబరాలలాగా జరుగుతున్నాయని అన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లను వెలికి తీసేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ ఇమ్రాన్, బుద్దాపు డేవిడ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భలే మంచి రోజు సాంస్కృతిక మేళా

విశాలాంధ్ర - చీరాల : 2024 నూతన సంవత్సరం సందర్భంగా ఆనం దం, ఆలోచన, విజ్ఞానం, సామాజిక చైతన్యం అంశాలతో మేళవించి భలే మంచి రోజు పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. జన విజ్ఞాన వేదిక సాంస్కృతి విభాగం సౌజన్యంతో ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక,సీనియర్ సిటిజన్స్ ప్రజానాట్యమండలి అభ్యుదయ భావాల వేదిక, ఝాన్సీ రాణి కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సరం రానున్న సందర్భంగా గురువారం చీరాలలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశం నిర్వహించారు. చీరాల,వేటపాలెం, చినగంజాం వెదు ళ్ళపల్లి, పెదనందిపాడు,కాకుమాను పెదనందిపాడు,బాపట్ల, కర్లపా లెం, పీవీపాలెం, చెరుకుపల్లి మండలాల్లో జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో చీరాల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు గాదె హరిహరరావు, అసోసియేషన్ కార్యదర్శి ఏ రామారావు, అభ్యుదయ భావాల వేదిక నిర్వహకులు బక్క జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే మహిళలకు రక్షణ, ఆర్థికాభివృద్ధి: వేడేశన

విశాలాంధ్ర - బాపట్ల : టీడీపీ అధికారంలో ఉంటే మహిళలకు రక్షణ ఆర్థికాభివృద్ధి సాధ్యమని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట,భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వెంగళ విహార్, బాపట్ల మండలం స్టువార్టుపురం గ్రామంలో పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్‌కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్వర్ణ యుగం రావాలంటే తెలుగుదేశంపార్టీతోనే సాధ్యం మన్నారు. నా తోబుట్టువుగా అక్కా చెల్లిగా భావించి పసుపు కుంకుమ ఇచ్చి మీ ఆశీస్సులు కోసం వచ్చానని నన్ను ఆశీర్వదించి ఆదరిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళల ఆర్థికాభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు, డ్వాక్రా రుణాలు అమలు చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా శక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతారన్నారు. సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షత, విజన్ నేడు చాలా అవసరం అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మన బిడ్డల భవిష్యత్తు బాగుంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కరెంట్ చార్జీలు, చెత్త పన్ను వేయడంతో పాటు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని ఓటు తోనే వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల సంపూర్ణ మద్దతుతో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బాపట్ల పట్టణంను అన్నివిధాలా అభివృద్ధి చేసే బాధ్యత తనదని నరేంద్ర వర్మ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చీరాల : స్వాతంత్ర్య పోరాటం నుండి అఖండ భారతావని నిర్మాణం జరిగే వరకు ప్రతి భారతీయుడి గుండెల్లో నిలచిన పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి దేవరపల్లి రంగారావు అన్నారు.గురువారం జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చైతన్య మనో వికాస కేంద్రం విఠల్ నగర్ నందు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దేవరపల్లి రంగారావు ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి రంగారావు మాట్లాడుతూ చిన్న చిన్న సంస్థానాలుగా విడిపోయిన భారత్‌ను స్వాతంత్ర్యం తరువాత అఖండ భారతవనిగా కాంగ్రెస్ పార్టీ తీర్చిదిద్దిందన్నారు.దేశాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని,కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని బీజేపీ పాలకులు అమ్ముకుంటున్నారని అన్నారు. బీజేపీ పాలనలో మతాల మధ్య చిచ్చుపెడుతూ మనుషులను విభజిస్తున్నారని, కాంగ్రెస్ పాలనలో భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఐక్య భారతదేశం నిర్మించారన్నారు. దేశాభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని,నేటి యువత దేశ భవిష్యత్తు కోసం రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన అధ్యక్షులు పేర్లి బుజ్జిరాజు,మండల అధ్యక్షులు యర్రకుల శ్రీనివాసరావు, వేటపాలెం మండల అధ్యక్షులు యెనుముల సూర్య ప్రదీప్, కర్రెద్దుల సురేష్, చీరాల పట్టణ అధ్యక్షులు బండ్లమూడి విజయ్ కుమార్, పీటర్ రమేష్,మేరిగ రమేష్ బాబు,షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు : అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర ఎస్సీ డిపార్ట్ మెంట్ కో చైర్మన్ ఉద్దండి మల్లికార్జున రావు, శ్రీపతి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజలందరికి సమాన హక్కులు, సమానత్వంతో సోదర భావంతో మెలగాలని, స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది కార్యకర్తలు, నాయకులు ప్రాణాలు పణంగా పెట్టి ప్రపంచంలోనే వున్నతమైన రాజ్యాంగాన్ని అందించి దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిన చరిత్ర కాంగ్రెస్‌దేనని రాబోయే 2024 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటేనే ప్రజలు స్వేచ్ఛగా ఉండగలరని తెలిపారు. నగర అధ్యక్షురాలు దాసరి నాగలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి ఆది నారాయణరెడ్డి, పీసీసీ సభ్యులు రసూల్, కొప్పోలు సుబ్బారావు, తెలగాలపుడి బుజ్జి, ఉంగరాల శ్రీను, పఠాన్ కరీముల్లా ఖాన్, కరీం బేగ్, సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : సచివా లయం సిబ్బందికి వాలంటీర్స్ అందుబాటులో ఉండాలని ఎంపీడీవో తాతపూడి సుకుమార్ అన్నారు. గురువారం మండలం లోని రామగోపాలపురం, ఇమ్మడి చెరువు, పందువ నాగుల వరం, గుడిపాటి పల్లి సచివాలయాలను సిబ్బంది పనితీరును పరిశీలించారు. సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్య దర్శులు, వాలంటీర్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వాలంటీర్స్ సచివాలయ సిబ్బందికి ఎప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. సచివాలయ పరిధిలోని పలు రకాల సమస్యలు ప్రజల నుండి వస్తూ ఉంటాయన్నారు. మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్య దర్శులు, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ మేలుకోరేది కాంగ్రెస్ మాత్రమే

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మైనార్టీల మేలు కోరేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆ పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు పఠాన్ రాజేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పఠాన్ రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మౌజన్,ఇమామ్, కాజీలకు నెలకు దాదాపు రూ. 12 వేల గౌరవ వేతనం ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశానని తెలిపారు. అదేవిధంగా నాలుగువేల కోట్ల బడ్జెట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకం అని పేర్కొన్నారు. పక్క రాష్ట్ర ప్రభుత్వాలు మైనారిటీలను ఎంతో గౌరవిస్తూ మైనారిటీలను అందరితో సరి సమానంగా చూస్తూ ఉంటే మన ఆంధ్రప్రదేశ్లో జగన్ ప్రభుత్వంలో మైనారిటీలను నిట్ట నిలువ ముంచారని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ముస్లిం సోదర సోదరీమణులకు షాదీ తోఫా కింద రూ. 50 వేలు ఇస్తుంటే ముస్లింలకు షాదీ తోఫా కింద లక్ష రూపాయలు ఇస్తానని పాదయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డి హామీలు ఇచ్చి లక్ష రూపాయలు ఇవ్వకపోగా 50 వేలను కూడా ఇవ్వకపోవడం ఎంతో శోచనీయమని తెలియజే శారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే ఏర్పడాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరిని కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా చూసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అనే అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని ఎదురుచూస్తున్నారన్నారు. తాజ్‌హుద్దిన్,నజీర్ హుసేన్, ఆమన్ ఉల్లా బేగ్, ముజీబుర్ రెహమాన్, జిలాని, బుజ్జి, కర్రిమూల్లా, నక్కల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మండలాల్లోనూ అంబేద్కర్ చిత్రపటాలు ఆవిష్కరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : జనవరి 19 తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవాడలో ఆవిష్కరిస్తున్నందున అన్ని మండలాలలో అంబేద్కర్ చిత్రపటాలను ఆవిష్కరించాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం అమలు తీరుపై ప్రజలలో విస్తృతమైన అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సంక్షేమ పథకాల అమలుపై గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి అన్ని శాఖల జిల్లా అధికారులతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. వై.ఎస్.ఆర్. పింఛన్ కానుక, వై.ఎస్.ఆర్. ఆసరా, వై.ఎస్.ఆర్. చేయూత పథకాలను జిల్లాలో అట్టహాసంగా ప్రారంభించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. వై.ఎస్.ఆర్.పింఛన్ కానుక రూ.3,000లకు ప్రభుత్వం పెంచిన నగదును జనవరి ఒకటో తేదీ నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు జరిగే కార్యక్రమాలకు ప్రతి మండలంలో మంత్రులు, శాసనసభ్యులు హాజరయ్యేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి వచ్చే లేఖను ప్రతి లబ్ధిదారునికి అందించాలన్నారు. ఈనెల 23వ తేదీన ప్రారంభించే వై.ఎస్.ఆర్. ఆసరా పథకాన్ని 31వ తేదీ వరకు అన్ని మండలాలలో లబ్ధిదారులకు పంపిణీ జరిగేలా చూడాలన్నారు. వై.ఎస్.ఆర్. చేయూత పథకం లబ్ధిదారులకు ఫిబ్రవరి ఐదు నుంచి 14వ తేదీ వరకు యూనిట్లు పంపిణీ చేయాలన్నారు. లబ్ధిదారుల అభిప్రాయాలను వెల్లడించాలన్నారు. ఎంపికైన వారికి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, అనుబంధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.